సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానం పెట్టాలి

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 25: సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానం ప్రవేశపెట్టాలని ఖమ్మం డీసీసీబీ అధికారి, ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం నాగేందర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో జరుగుతున్న సంఘం జాతీయ 8వ సదస్సులో ఆయన మాట్లాడారు. రెండురోజుల సదస్సులో భాగంగా ఆయన ముగింపురోజు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పెట్టుబడులను సహకార బ్యాంకుల్లోనే ఉంచాలని ఆయన తెలిపారు. సదస్సులో అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం, ఏపీటీబీఎఫ్ కార్యదర్శి బీఎస్ రాంబాబు, ఏఐసీబీఎఫ్ వైస్ ప్రెసిడెంట్ కనకం జనార్దన్ వివిధ జిల్లాల కోఆపరేటివ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏఐసీబీఈఎఫ్ కార్యదర్శిగా నాగేందర్

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 25: ఆల్ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏఐసీబీఈఎఫ్) జాతీయ కార్యదర్శిగా పాశం నాగేందర్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో రెండురోజుల సంఘం జాతీయ సదస్సు అనంతరం నాగేందర్‌ను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం డీసీసీబీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన గత కొద్ది రోజుల నుంచి అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నారు.

ఖమ్మం ఏఎంసీ అసిస్టెంట్ సెక్రటరీగా వీరాంజనేయులు

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 25: నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ కార్యదర్శిగా పీ వీరాంజనేయులు నియామకం అయ్యారు. రాష్ట్రంలో ఆయా వ్యవసాయ మార్కెట్లలో పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న పలువురికి ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. అందులో భాగంగానే ఖమ్మం ఏఎంసీలో సూపర్‌వైజర్‌గా పనిచేసిన వాసాల వెంకటేశ్వర్లు ఉద్యోగోన్నతిపై వైరా మార్కెట్‌కమిటీ అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీ అయ్యారు. మద్దులపల్లి మార్కెట్ కమిటీలో సూపర్‌వైజర్ హోదాలో ఇన్‌చార్జ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న పీ వీరాంజనేయులు ఉద్యోగోన్నతితో ఖమ్మం ఏఎంసీకి బదిలీ అయ్యారు.

పాండురంగాపురంలో 'బోగ్-భండార్'

రఘునాథపాలెం, ఫిబ్రవరి 25 : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం 2వ డివిజన్ పాండురంగాపురం ఆలయంలో ఆదివారం బోగ్-బండార్ కార్యక్రమం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మూడ్ బాల్‌సింగ్, చక్రవర్తినాయక్, మంగీలాల్ జాదవ్, జయపాల్, భాగ్యారావు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చింతాల హరిణి, వయస్సు :** 25సం॥లు, D/o: **చింతాల శ్రీనివాసరావు, భర్త : పెద్ది కౌటిల్య, వృత్తి:**ప్రైవేట్ ఎంప్లాయి, **నివాసం** : ఇ.నెం. 3-43, రఘునాథపాలెం గ్రామం, మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పాకబండ రెవిన్యూ సర్వే నెం. 105/2 మింజుమలే, ప్లాటు నెం.85 part, **డాక్యుమెంట్ నెం. 12027/2023, విస్తీర్ణము :** 173-33 చ॥గ॥ (లేక) 144-92 చ॥మీ॥ గల ఖాళీ స్థలం స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** ప్లాటు నెం. 104, **పడమర :** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.86, **దక్షిణము :** ప్లాట్ నెం.85 Part.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కళాకారుడికి ఆర్థిక సాయం

ఖమ్మం, ఫిబ్రవరి 25 : ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కళాకారుడు రచ్చా రామారావుకు ఖమ్మంకు చెందిన ప్రముఖ కళాపోషకుడు డాక్టర్ నాగబత్తిన రవి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. రామారావు సతీమణి రాజ్యలక్ష్మి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. అంత్యక్రియలకు నాగబత్తిన రవి ఆర్థిక సాయం అందించారు.

వలస కూలీలకు దుస్తులు

మధిర, ఫిబ్రవరి 25: ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన మిర్చి కూలీలు, బొమ్మలు తయారీ కుటుంబాలకు ఆదివారం లంకా బట్టల బ్యాంకు నిర్వాహకుడు లంకా కొండయ్య దుస్తులు అందజేశారు. దెందుకూరు, మడుపల్లి ప్రాంతంలో ఉన్న వలస కూలీలకు దుస్తులు అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఆడెపు చిన్న నరసింహారావు** S/o: **లాలయ్య (లేటు),** వయస్సు : 37సం॥లు, **నివాసం :** ఇ.నెం. 8-66, తనికెళ్ల గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ కొణిజర్ల మండల పరిషత్, తనికెళ్ల రెవిన్యూ గ్రామ హద్దులలో తనికెళ్ల గ్రామ పంచాయితీ 8వ వార్డులో విస్తీర్ణము : 69.24 చ॥గ॥ ల నివేశన స్థలము, **డాక్యుమెంట్ నెం.779/2017,** అట్టి స్థలములో గల ఇంటి నెం. 8-66 గా గల గృహము యొక్క గల విదుత్ సర్వీసు మీటరు, సకల విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8,000/-లు గృహము యొక్క వయస్సు : 2 సం॥లు అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు :** పి.దుర్గయ్య మరియు నాగయ్య గారి ఇల్లులు, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** పొన్నం సోమయ్య గారి ఇల్లు, **దక్షిణము :** అంగడాల స్వాతి గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా రమేష్,** S/o: **మంగ్య, వయస్సు :** 36సం॥లు, **వృత్తి :**వ్యవసాయం, **నివాసం :** రంగంబంజర గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కల్లూరు గ్రామపంచాయితీ, కల్లూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం.228/ఆ/అ, 228/ఆ/ఇ మింజుమలే ఏర్పాడునకు చెందనటువంటి ఇంటిరీయల్‌గా వున్న జూనియర్ కాలేజి వెనుక భాగములో గల ప్లాట్ నెం. 12, **డాక్యుమెంట్ నెం. 1710/2019,** దాఖలా విస్తీర్ణము : 237-00 చ॥గ॥ సమానమగు 199.08 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** లక్కినేని రమేష్ గారి స్థలము, **పడమర :** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.13, **దక్షిణము :** ప్లాట్ నెం.11.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **RACHARLA REKHA** CHANGED MY NAME AS **GUDELA REKHA** W/O.**GUDELA DURGA PRASAD** R/O. H NO. 9-5-49, SANYASI BASTHI, KOTHAGUDEM-507101, BK DIST.
KMM

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

★**హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి** సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

FINANCIAL SERVICES

★**రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార** రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నోవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ప్రయాణం.. ప్రమాదం

ధ్వంసమైన రోడ్డు

కూలిన రక్షణ గోడలు

వైరా రూరల్, ఫిబ్రవరి 24: వైరా మండలంలోని పలు గ్రామాల మధ్య రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. రెబ్బవరం - ఖానాపురం, గన్నవరం మీదుగా నెమలి వరకు నిత్యం వేలాదిగా భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని నెమలి గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో జాతరలు జరుగుతుంటాయి. వీటికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. రోడ్లు దెబ్బతిని ఉండడం, భారీ మూలమలుపు వద్ద కనీసం సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రయాణాలు ప్రమాదకరంగా మారాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల కల్వర్టుల వద్ద రక్షణ గోడలు, సైడ్‌వాల్స్ విరిగి ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మల్లు వెంకటేశ్వర్లుకు నివాళి

వైరారూరల్, ఫిబ్రవరి 25: వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సంస్మరణ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్లు రవి, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సిరెడ్డి హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న భట్టి విక్రమార్క-నందిని దంపతులు

సండ్ర పరామర్శ

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, ఫిబ్రవరి 25: మండలంలోని లక్ష్మీపురం(రాళ్లబంజర) మాజీ సర్పంచ్ ధనేకుల జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం ఆమె సంస్మరణ సభకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. తొలుత జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, కమ్లీ, నాయకులు లక్కినేని రఘు, మేకల కృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్ ఉన్నారు.

28న ప్రతిష్ఠా మహోత్సవం

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 25: మండలంలోని బుగ్గపాడులోని విశ్వధర్మ క్షేత్రంలో అన్నపూర్ణ సహిత మోక్ష రుద్రేశ్వరస్వామి ఆలయంలో గణపతి, వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, ధ్వజస్తంభ, శ్రీచక్ర, నవగ్రహ ప్రతిష్ఠ ఈ నెల 28న వాస్తుసిద్ధాంతి వెల్లటూరి ప్రసాదాచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. శనివారం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి నిర్వహించిన గోపూజ, యంత్రానుష్ఠారాలు, హోమంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సత్తుపల్లి, ఫిబ్రవరి 25: పట్టణంలోని ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేంసూరు రోడ్‌లోని మెట్టాంజనేయస్వామి ఆలయం వద్ద పట్టణ ఫుట్‌పాత్ వ్యాపారులు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. బ్యాంక్ రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

బోనకల్లు, ఫిబ్రవరి 25: మండలంలోని తూటికుంట్ల గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఆదివారం పట్టపగలు ఆలయంలో ఎవరూ లేకపోవడంతో ఆలయ ప్రాంగణంలోని హుండీ తాళాలు పగులగొట్టి భక్తులు సమర్పించిన నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూలీలకు గాయాలు

కొణిజర్ల, ఫిబ్రవరి 25: రోడ్డు ప్రమాదంలో కూలీలకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం.. నల్గొండ జిల్లా కేతుపల్లి మండలం కొత్తపేటకు చెందిన కూలీలు మిరపకాయలు కోసేందుకు జూలూరుపాడు మండలం వచ్చారు. పనులు పూర్తి కావడంతో తిరిగి వాహనంలో సొంతూరు వెళ్తుండగా పల్లిపాడు సమీపంలో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. డ్రైవర్ కామేష్, కూ లీలు సువార్త, విమలమ్మ, లాజరు, కమలమ్మకు గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించారు. కేసును ఎస్సై శంకర్‌రావు దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

బోనకల్లు, ఫిబ్రవరి 25: పెండింగ్‌లో ఉన్న డీఏ, ఈ కుబేర్ల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు కోరారు. ఆదివారం మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ కుబేర్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. వెంకన్న, ఉద్దండు షరీఫ్, గుగులోత్ రామకృష్ణ, కొట్టే వెంకటరత్నం, పీవీ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25: పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని సంఘం కార్యాలయంలో మండల కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. మండల బాధ్యులు ఎన్ నవీన్, పీ మహేశ్ మాట్లాడుతూ సీఎం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని కోరారు. ఎస్‌కే యూసుఫ్ సైదా, ఎన్ శైలజా, సువర్ణ ప్రసాద్, నవీన్‌కుమార్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, కృష్ణారావు, రంగమ్మ, శేషగిరిరావు పాల్గొన్నారు.

కిరాణాషాపు, సామగ్రి దహనం

బోనకల్లు, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చేపలమడుగు శ్రీనుకు చెందిన బడ్డీ కొట్టు, గడ్డివాము, ద్విచక్ర వాహనాన్ని దహనం చేశారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్నాని ఎస్సై మధుబాబు తెలిపారు.

సిమెంట్ బల్లలు ఏర్పాటు

పెనుబల్లి, ఫిబ్రవరి 25: లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు దేశిన్ని శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో మండలంలోని చిన్నమ్మగూడెంతండాలో రూ.18 వేలు విలువ చేసే ఆరు సిమెంట్ బిల్లలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌సలాం, ప్రెసిడెంట్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుంకర సత్యనారాయణ, ట్రెజరర్ పొన్నగంటి వినాయకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 25: మండలంలోని కిష్టాపురం తండాలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

కొణిజర్ల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని తనికెళ్లలోని గ్రేస్ ఓపెన్ స్కూల్‌లో పీసీపీ తరగతులను ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పాపారావు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ శ్రీవేణు, అసిస్టెంట్ ఏఐ కోఆర్డినేటర్ బీ.కృష్ణయ్య, చంద్రబాబు, పుల్లారావు పాల్గొన్నారు.

సేవా ఫౌండేషన్‌లో అన్నదానం

మధిర, ఫిబ్రవరి 25: పట్టణంలోని సుశీల డిగ్రీ కళాశాలలో సమీపంలో ఉన్న ఆదరణ సేవా ఫౌండేషన్‌లో ఆళ్ల సతీష్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఆళ్ల శంకర్‌రావు-బేబీ ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహారిణి శంకర్‌రావు కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆళ్ల కృష్ణ, గుర్రం భాస్కర్‌రావు, చెంచు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలతో బోధన అభినందనీయం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో, రవిమారుత్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 : మారుతున్న పరిస్థితులకనుగుణంగా టెండర్ రూట్స్ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులకు బోధించడం అభినందనీయమని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. ఆదివారం టెండర్‌రూట్స్ పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వర్క్ టు లెర్న్ పద్ధతిలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందన్నారు. చదువు అంటే పుస్తకాలు మాత్రమేకాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ అన్నారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రెజోనెన్స్'లో వీడ్కోలు వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గణేష్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 : నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేశ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పాఠశాల చైర్మన్ కొండా శ్రీధర్‌రావు, డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ప్రసన్నరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'న్యూరిడ్జ్' సైన్స్ ఎక్స్‌పో

రామన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీఐ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 : నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో ఆకట్టుకుంది. ఆదివారం ముగింపు సదస్సు నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సమస్యలకు పరిష్కారం చూపేలా నమూనాలను ఆవిష్కరించారు. పిల్లలంకాదు.. పిడుగులం అనేలా సైన్స్ ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ప్రతిఒక్కరిని ఆలోచింపజేశాయి. మేధస్సుకు పదునుపెట్టి ఊహించని రీతిలో రూపొందించిన 'మల్టీపుల్ యూసింగ్ డ్యామ్స్' ఎగ్జిబిట్ మేధావులను ఆలోచింపజేస్తున్నాయి. నమూనాల ప్రదర్శనలతోపాటు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ, సౌరశక్తి, యంత్రాలు, మోటార్లు, జీవశక్తి వంటి ప్రయోగాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీహరి, కరస్పాండెంట్ కాపూరి పద్మావతి, డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 : విద్యార్థులు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. ఆదివారం శ్రీచైతన్య పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డీఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం ఆరు ఎకరాల ప్రాంగణంలో గ్లోబల్ విస్తా స్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో సత్తాచాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, కార్పొరేటర్ నిరీషారెడ్డి, ఏజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్స్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాల రాయుళ్ల అరెస్ట్

వైరాటౌన్, ఫిబ్రవరి 25: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 11 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.57వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ నిలిపివేత

వైరాటౌన్/వైరా రూరల్, ఫిబ్రవరి 25: వైరా మండల పరిధిలోని గండగలపాడు, లక్ష్మీపురం, ముసలిమడుగు, కొండకొడిమ, ఖానాపురం ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని వైరా విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష

ఖమ్మం సిటీ/ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 25 : నగరంలోని పీవీ నర్సింహారావు పార్కులో ఆదివారం కరాటే విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఎగ్జామినర్‌గా డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ తెలంగాణ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. మొత్తం 60మంది విద్యార్థులు పాల్గొనగా, 30మందికి ఎల్లో, ఐదుగురు విద్యార్థులకు ఆరెంజ్, 15మందికి బ్లూ, ఐదుగురికి గ్రీన్, మరో ఐదుగురికి బ్రౌన్‌బెల్టులు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ బ్లాక్‌బెల్టు ఏడో డాన్ జిల్లా డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ ప్రధాన కార్యదర్శి ఖాసీంషేక్, కోశాధికారి బ్లాక్‌బెల్టు ఐదో డాన్ ఆరిఫ్ షేక్ పాల్గొన్నారు.

'ఖమ్మం ఎంపీగా పోటీలో జెట్టి'

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 25 : ఖమ్మం పార్లమెంటుకు తాను పోటీ చేస్తున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జెట్టి కుసుమకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంతో తనకెంతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని, ఏఐసీసీ కార్యదర్శి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవకాశం కల్పిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 25 : కోతల్లేని కరెంటును అందించడంలో భాగంగా విద్యుత్‌శాఖ అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. మంచుకొండ సెక్షన్ పరిధిలోని బూడిదెంపాడు, పరికలబోడుతండా, బావోజీ తండా, మల్లేపల్లి గ్రామాల్లో 25 కేవీఏ సామర్థ్యం గల ఆరు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు డీఈ రామారావు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఈ ట్రాన్స్‌ఫార్మర్లు దోహదపడుతాయన్నారు. పనులను ఆదివారం ఏడీఈ సంజీవకుమార్, ఏఈ సతీశ్‌తో కలిసి పర్యవేక్షించారు.

అన్నదాతలపై కాల్పులు అమానుషం

ఖమ్మం, ఫిబ్రవరి 25 : పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అన్నదాతలపై మోదీ ప్రభుత్వం కాల్పులు జరపడం అమానుషమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ అన్నారు. ఢిల్లీలో రైతుల ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మంచికంటి మీటింగ్‌హాలులో ఆదివారం ఏర్పాటు చేసిన సదస్సులో పోతినేని మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంఎస్‌పీపై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన నాటి గుజరాత్ సీఎం నరేంద్ర మోదీ నేడు ప్రధానమంత్రిగా ఆ కమిటీ సూచనలను ఆచరణలో పెట్టడంలేదని విమర్శించారు. స్వామినాథన్ సిఫారసుల అమలుతోనే ఆయనకిచ్చిన భారతరత్నకు సార్థకత చేకూరుతుందని స్వయంగా ఆయన కుమార్తె మధుర వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. ధాన్యాలు, పప్పులు, నూనె గింజలు, వాణిజ్య తదితర 23 రకాల పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నా మోదీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, బండి రమేశ్, వై.విక్రం, తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేశ్, బొంతు రాంబాబు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

పెనుబల్లి, ఫిబ్రవరి 25: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా పనిచేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు నిలబడలేదని, రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజానీకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బీరెల్లి లాజరు, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, నల్లమల ప్రతాప్, పొదిలి భాస్కర్, తడికమళ్ల వెంకటేశ్వరరావు, చిల్లిముంత ముత్తారావు, వెంటకనర్సయ్య, మిద్దె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

'సోయం గంగులు' పుస్తకావిష్కరణ

ఖమ్మం, ఫిబ్రవరి 25 : రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, పాల్వంచ ప్రాంత ఆదివాసీ ముద్దుబిడ్డ 'సోయం గంగులు' జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆదివారం సీనియర్ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి, రాయల చంద్రశేఖర్, గుర్రం అచ్చయ్య, పుసులూరి నరేందర్ ఆవిష్కరించారు. ఖమ్మం నగరంలోని రామనరసయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ చరిత్ర పొరల్లో దాగిన ప్రజా పోరాటయోధుల జీవిత చారిత్రక సత్యాలను ప్రజల ముందుంచే ఉద్దేశంతో రవన్న ట్రస్ట్ అనేక మంది జీవితచరిత్ర పుస్తకాలను ఆవిష్కరిస్తున్నదని తెలిపారు. సోయం గంగులు పుస్తకానికి సమాచారాన్ని స్వీకరించిన ఆర్.శివలింగం, నవలీకరించిన కే ముత్యంని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, యాదయ్య, వై కృష్ణయ్య, చావా రమేశ్, రాయల రవికుమార్, ఆర్‌ఆర్ ప్రసాద్, చావ రాము నరసింహారావు, ఆళ్ల రామారావు, అశోక్ పాల్గొన్నారు. రవన్న ఎనిమిదో వర్ధంతి సభలను మార్చి 9న గ్రామగ్రామాన జరపాలని ట్రస్ట్ బాధ్యులు పిలుపునిచ్చారు.

సీతారాముల కల్యాణం

వైరాటౌన్, ఫిబ్రవరి 25: వైరా చెరువు గట్టు అలుగుల వద్ద ఉన్న దాసాంజనేయస్వామి ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు హనుమాన్ చాలీసా పఠించారు. స్వామివారి కల్యాణంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ఎమ్మెల్య రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఏదునూరి సీతారాములు, సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, పమ్మి అశోక్, బోళ్ల గంగారావు, ఆది ఆనందరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, దార్న రాజశేఖర్, చెరుకూరి కిరణ్, శ్రీధర్, ఏదునూరి శ్రీను, వాంకుడోత్ బీక్యా, తోటకూర గోపి, శరత్‌చౌదరి, తేజావత్ స్వామి, మున్నా యాదవ్, ముళ్ళపాటి సీతారాములు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు వర్తింపచేయాలి

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 25: ప్రభుత్వం ఆరు గ్యారంటీలను రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయిని పార్టీ కార్యాలయంలో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ రూ.వెయ్యి నుంచి రూ.3వేలు మాత్రమే వస్తుందన్నారు. ఇల్లు లేని పేదలు కూడా తమలో ఉన్నారని, తెల్లరేషన్‌కార్డు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం కార్యదర్శి ఆర్‌వీ కుమార్, సంఘ అధ్యక్షుడు ఎల్ఎస్ రెడ్డి, దాసు, రాష్ట్రకమిటీ బాధ్యులు గద్దం శ్రీనివాసరావు పాల్గొన్నారు.